ChimataMusic.com

# చేతికి గాజుల్లా.. కళ్ళకు కాటుకలా..

**చిత్రం: రాధా కళ్యాణం (1981)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: జ్యోతిర్మయి**

**సంగీతం: K V మహాదేవన్**

---

**పల్లవి:**

చేతికి గాజుల్లా.. కళ్ళకు కాటుకలా..
చేతికి గాజుల్లా.. కళ్ళకు కాటుకలా..
నుదిటికి తిలకంలా.. రాధకు మాధవుడు!

చేతికి గాజుల్లా.. కళ్ళకు కాటుకలా..
నుదిటికి తిలకంలా.. రాధకు మాధవుడు!

**చరణం 1:**

మానసమున నీ ప్రణయము మారుమ్రోగగా..
కావ్య గానమాలపించి కవి నేనైతి..
మానసమున నీ ప్రణయము మారుమ్రోగగా..
కావ్య గానమాలపించి కవి నేనైతి..

మధుమాసము చెలి మోమున విరబూయగనే..
మధుమాసము చెలి మోమున విరబూయగనే..
భావ రాగ తాళములను మేళవించితీ..

ఏటికి కెరటంలా.. పాటకు చరణంలా..
సీతకు రాముడిలా.. రాధకు మాధవుడు!

చేతికి గాజుల్లా.. కళ్ళకు కాటుకలా..
నుదిటికి తిలకంలా.. రాధకు మాధవుడు!

## చరణం 2:

పూల పరిమళాల గాలి పలుకరించగా..
నీలి నీలి మేఘమాల పరవశించెను..
పూల పరిమళాల గాలి పలుకరించగా..
నీలి నీలి మేఘమాల పరవశించెను..

నవనీతపు చెలి హృదయము నను చేరగనే..
నవనీతపు చెలి హృదయము నను చేరగనే..
అతిశయమున బ్రతుకువీణ శృతులు చేసెనూ..

పగటికి సూర్యునిలా.. రేయికి జాబిలిలా..
గౌరికి ఈశునిలా.. రాధకు మాధవుడు!

చేతికి గాజుల్లా.. కళ్ళకు కాటుకలా..
నుదిటికి తిలకంలా.. రాధకు మాధవుడు!